# ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 4 | సంచిక: 42 | పేజీలు: 6 | వెల: రూ.3/- | సోమవారం 25 మే 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి



**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608


# జూలై 7న కొత్త కేబినెట్..?

## 43 మంది కొత్త మంత్రులు ప్రమాణం చేసే అవకాశం

## 12 మంది కేంద్ర మంత్రులకు ఉద్వాసన

హైదరాబాద్, మే 24 (ప్రభాత ఉదయం)

మోదీ 3.0 ప్రభుత్వం మరో కొన్ని రోజుల్లో రెండేళ్ల పాలనను విజయవంతంగా పూర్తి చేసుకోనుంది. ఈ కీలక మైలురాయిని పురస్కరించుకుని కేంద్రమంత్రి వర్గంలో భారీ మార్పులు, చేర్పులకు అంతర్గతంగా చకచకా సన్నాహాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే గత శాఖల వారీగా మంత్రుల పనితీరుపై ప్రధాని మోదీ క్షుణ్ణంగా సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ పథకాల అమలు, లక్ష్యాల సాధన, పరిపాలనా బాధ్యతల్లో ఎక్కడైనా లోపాలు ఉంటే వాటిపై ప్రత్యేక దృష్టి సారించారు. కొన్ని శాఖల పేలవమైన పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన ప్రధాని.. మంత్రులు, అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. దేశ పురోభివృద్ధే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సైనిక క్రమశిక్షణతో పని చేయాలని, ప్రజాధనాన్ని వీలైనంతగా పొదుపు చేయాలని స్పష్టం చేశారు. మారుతున్న అంతర్జాతీయ పరిస్థితులకు అనుగుణంగా ప్రభుత్వ వ్యవస్థ పనితీరు మారాలని, వికసిత భారత్ లక్ష్యం కోసం రంగాల వారీగా దూసుకుపోవాలని మోదీ పిలుపునిచ్చారు.



### 20 నుంచి 30 మంది మంత్రుల మార్పు..

ఈసారి జరగబోయే పునర్వ్యవస్థీకరణలో దాదాపు 20 నుంచి 30 మంది మంత్రుల వరకు మార్పులు చేర్పులు ఉండవచ్చని ఢిల్లీ వర్గాల సమాచారం. పనితీరు సరిగ్గా లేని కొందరు సీనియర్లను తప్పించి, వారి స్థానంలో కొత్త ముఖాలకు, ముఖ్యంగా యువత, మహిళలకు కేబినెట్‌లో చోటు కల్పించే యోచనలో బీజేపీ అధిష్ఠానం ఉంది. గతంలో మోదీ 2.0 హయాంలో జూలై 7, 2021న జరిగిన అతిపెద్ద కేబినెట్ ప్రక్షాళనలో 43 మంది కొత్త మంత్రులు ప్రమాణం చేయగా, 12 మంది సీనియర్లకు ఉద్వాసన పలికారు. ఇప్పుడు కూడా అదే తరహాలో గట్టి నిర్ణయాలు తీసుకోనున్నారు. అయితే రాబోయే రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు, సామాజిక సమీకరణాలను దృష్టిలో ఉంచుకుని, క్షేత్ర స్థాయిలో పట్టున్న కొందరు అనుభవజ్ఞులైన సీనియర్ నేతలకు మళ్లీ కేబినెట్‌లో చాన్స్ ఇవ్వనున్నారు. రాబోయే 2027 నాటికి దేశంలోని ...మిగతా 2లో



# భగ.. సెగ!

## నిప్పుల కుంపటిలా రాష్ట్రం

## ఉక్కపోతతో అల్లాడుతున్న ప్రజలు

హైదరాబాద్, మే 24 (ప్రభాత ఉదయం)

ఆకాశంలో వేల అగ్నిబాణాలతో సూర్యారావు విరుచుకుపడుతుంటే.. భూమి అల్లాడిపోతోంది. పొద్దున్నే గడియారంలో ఎనిమిదో గంట కొట్టక ముందే భాస్కరుడు తన వేడి సెగలను భూమిపైకి విసురుతున్నాడు. మధ్యాహ్నానికి మార్తాండుడు ఉగ్రరూపం దాల్చి, మనుషులను నిలువునా ఫ్రై చేసి పారేస్తున్నాడు. 'నేను కన్ను తెరిస్తే మాడిపోవాల్సిందే' అన్నట్టుగా దినకరుడు మండే నిప్పులను కురిపిస్తుంటే, జనం పిట్టల్లా రాలిపోతున్నారు. తెలంగాణలో గురువారం 22 మంది చనిపోయారు. శుక్రవారం అయితే అంతకు మించి. ఏకంగా ఆ ఒక్కరోజే 34 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇక శనివారం నాడైతే ఉగ్రరూపం చూపించాడు సూర్యుడు. ఏకంగా 51 మందిని బలితీసుకున్నాడు. ఏపీలోనూ అదే పరిస్థితి. గత రెండు రోజుల్లోనే 37 మంది ప్రాణాలు అనంతవాయువులో కలిసిపోయాయి. ఊపిరి పీల్చుకుందామంటే గాలిలో తేమ లేదు. కేవలం వేడి సెగలు మాత్రమే ఉన్నాయి. పోనీ సూర్యాస్తమయం అయ్యాక ఊరట లభిస్తుందా అంటే అదీ లేదు. రాత్రి వేళ కూడా రవి వెదజల్లిన వేడి.. ...మిగతా 2లో



# తిరుమల కిట.. కిట!

## అసాధారణ స్థాయిలో భక్తుల రద్దీ

## వేసవి రద్దీ కారణంగా భక్తుల తాకిడి

తిరుమల, మే 24 (ప్రభాత ఉదయం)

తిరుమలలో శ్రీవారి భక్తుల రద్దీ అసాధారణ స్థాయిలో కొనసాగుతోంది. వేసవి సెలవులు, వీకెండ్ తోడుకావడంతో దేశం నలుమూలల నుండి భక్తులు తిరుమలకు పోటెత్తారు. దీంతో కొండపై ఎటు చూసినా భక్తుల జనసందోహమే కనిపిస్తోంది. ప్రస్తుతం శ్రీవారి సర్వదర్శనానికి 24 గంటలకు పైగా సమయం పడుతోంది. సాధారణ భక్తులకు తిరుమలేశుడి దర్శనం కల్పించడంలో తిరుమల తిరుపతి దేవస్థానం సరికొత్త రికార్డు సృష్టించింది. సాధారణంగా శుక్రవారాల్లో స్వామివారికి జరిగే ప్రత్యేక పూజా కైంకర్యాల వల్ల దర్శన సమయం తక్కువగా ఉంటుంది. అయినప్పటికీ, మే నెల 22న చరిత్రలో తొలిసారిగా ఒకే రోజు 94,758 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వేకువజామున జరిగే అభిషేక సేవ సమయంలోనూ సర్వదర్శనం క్యూలైన్‌ను యథావిధిగా కొనసాగించడం వల్ల అదనంగా మరో 5,850 మందికి దర్శన భాగ్యం కలిగింది. ఆ రోజు సర్వదర్శనానికి మొత్తంగా 17 గంటలకు పైగా సమయాన్ని కేటాయించారు. ఈ మే నెలలోనే ఒక్కరోజు దర్శనాల సంఖ్య 90 వేలు దాటడం ఇది నాలుగోసారి కావడం విశేషం. ప్రస్తుతం తిరుమలలోని వైకుంఠం క్యూ కాంప్లెక్సులు, నారాయణగిరి ఉద్యానవన షెడ్లు పూర్తిగా నిండిపోయాయి. క్యూలైన్లు శ్రీవారి ఆలయం వెలుపల ఉన్న బాటగంగమ్మ ...మిగతా 2లో



### నదిలో మునిగి ఒకే కుటుంబంలోని

# 8 మంది మృతి

### ఉత్తర కన్నడ జిల్లాలో ఘోరం

2

# కర్ణాటకపై సీఎం విజయ్ చూపు

## బెంగళూరు మున్సిపల్ ఎన్నికల్లో 'టీవీకే' పోటీకి సిద్ధం?

### త్వరలో బెంగళూరు మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు

### బెంగళూరులో నివసిస్తున్న లక్షలాది మంది తమిళులు

### కర్ణాటకలో జెండా పాతాలనుకుంటున్న విజయ్


చెన్నై, (ప్రభాత ఉదయం)

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ప్రభంజనం సృష్టించి అధికార పగ్గాలు చేపట్టిన నటుడు, తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ ఇప్పుడు పొరుగు రాష్ట్రాలపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. తన పార్టీ టీవీకే విస్తరణలో భాగంగా ఆయన కర్ణాటక రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చేందుకు వ్యూహాలు రచిస్తున్నట్లు సమాచారం. ముఖ్యంగా, త్వరలో జరగబోయే బెంగళూరు మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేయడం ద్వారా కర్ణాటకలో పార్టీ జెండా పాతాలని విజయ్ గట్టి ప్రయత్నాలు ...మిగతా 2లో



### కీవ్‌పై.. 'ఒరెష్నిక్' హైపర్ సోనిక్ క్షిపణితో

# రష్యా దాడి!



న్యూఢిల్లీ, మే 24 (ప్రభాత ఉదయం)

ఉక్రెయిన్ రాజధాని కీవ్ రీజియన్‌పై డ్రోన్లు, క్షిపణితో రష్యా మరోసారి విరుచుకుపడింది. బిలా సెర్క్వా నగరంపై ఆదివారం ఉదయం జరిపిన దాడిలో ఇద్దరు పౌరులు ప్రాణాలు కోల్పోగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. దాడి కారణంగా నగరంలోని ప్రభుత్వ కార్యాలయాలు, నివాస సముదాయాలు, పాఠశాలలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. గడిచిన నాలుగేళ్లుగా కొనసాగుతున్న ఈ యుద్ధంలో ఈ ఆయుధాన్ని ఉపయోగించడం ఇది మూడోసారి మాత్రమే కావడం గమనార్హం. దీనిపై ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీ తీవ్రంగా ...మిగతా 2లో



### ప్రొఫెసర్ నాగేశ్వర్‌పై

# కేసులు ఎత్తివేయండి

### ఏపీ ప్రభుత్వానికి హరీశ్ రావు విజ్ఞప్తి

2

# భూపాలపల్లి జిల్లాలో భారీ అగ్నిప్రమాదం

## మంటల్లో తగలబడిపోయిన L&T ఆఫీస్... కాలి బూడిదైన 'మేడిగడ్డ' కీలక డాక్యుమెంట్లు!

భూపాలపల్లి జిల్లా, మే 24 (ప్రభాత ఉదయం)

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మేడిగడ్డ బ్యారేజీ వద్ద తీవ్ర కలకలం రేగింది. బ్యారేజీ నిర్మాణ సంస్థ అయిన ఎల్అండ్‌టీ కార్యాలయంలో హఠాత్తుగా భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణానికి, డిజైన్లకు సంబంధించిన అత్యంత కీలకమైన అధికారిక పత్రాలు, రికార్డులు పూర్తిగా కాలి బూడిదైనట్లు తెలుస్తోంది. గతంలో బ్యారేజీ పిల్లర్లు కుంగిపోవడంపై దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున చర్చ జరిగిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఆ కుంగిన పిల్లర్లకు సంబంధించి నిపుణుల కమిటీలు, అధికారులు క్షేత్ర స్థాయిలో పలు రకాల సాంకేతిక పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇలాంటి అత్యంత కీలకమైన సమయంలోనే ఈ ఫైళ్లు ఉన్న ఆఫీసు తగలబడిపోవడం పట్ల సర్వత్రా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.



### ప్రమాదమా? కుట్ర కోణమా?: పోలీసుల ముమ్మర విచారణ

ఈ అగ్నిప్రమాదం కేవలం ప్రమాదవశాత్తు జరిగిందా, లేక ఆధారాలను అలికేసేందుకు ఎవరైనా ఉద్దేశపూర్వకంగా చేసిన కుట్రనా అనే కోణంలో పోలీసులు విచారణను వేగవంతం చేశారు. బ్యారేజీ వైఫల్యాలపై దర్యాప్తు జరుగుతున్న వేళ, అందులోని లోపాలను కప్పిపుచ్చేందుకు లేదా బాధ్యత నుంచి తప్పించుకోవడానికి ఈ ఘాతుకానికి ఒడిగట్టారా అనే అనుమానాలు రాజకీయంగానూ వేడి పుట్టిస్తున్నాయి. కార్యాలయంలోని షార్ట్ సర్క్యూట్ వల్ల ఈ ప్రమాదం జరిగిందా అనే సాంకేతిక కారణాలను పరిశీలించడంతో పాటు, అక్కడ ఉన్న సీసీటీవీ ఫుటేజీలను, భద్రతా సిబ్బంది వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు. ఈ ఘటన వెనుక ఉన్న అసలు నిజాలను త్వరలోనే బయటపెడతామని దర్యాప్తు అధికారులు స్పష్టం చేశారు.

# జూలై 7న కొత్త కేబినెట్..?

మొదటి పేజీ తరువాయి

ఏడు కీలక రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఇందులో భాగంగా వచ్చే ఏడాది ఫిబ్రవరి–మార్చి నెలల్లోనే ఉత్తరప్రదేశ్, పంజాబ్, ఉత్తరాఖండ్, గోవా, మణిపూర్ రాష్ట్రాలకు.. అలాగే ఈ ఏడాది నవంబర్–డిసెంబర్‌లో గుజరాత్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలకు ఎన్నికలు జరగాల్సి ఉంది. ఈ ఎన్నికలను బీజేపీ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటుండటంతో ఆయా రాష్ట్రాల నుంచి గెలిచిన నేతలకు కేంద్ర కేబినెట్‌లో సముచిత స్థానం దక్కనుంది. మరోవైపు దక్షిణాది రాష్ట్రాల్లో పార్టీని మరింత బలోపేతం చేయాలనే వ్యూహంలో భాగంగా తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల నుంచి కూడా కొందరు కీలక నేతలకు మంత్రి వర్గంలో ప్రాధాన్యత ఇచ్చే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది.

జూన్ 9 నాటికి మోదీ ప్రభుత్వం కేంద్రంలో 12 ఏళ్ల సుదీర్ఘ పాలనను పూర్తి చేసుకోనుంది. ఈ లోపే బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నవీన్ తన నూతన కార్యవర్గాన్ని ప్రకటించే అవకాశం ఉంది. ఇటీవల ఐదు రాష్ట్రాల ఎన్నికల వల్ల ఈ ప్రక్రియ ఆలస్యమైంది. అలాగే యూపీలో కొత్తగా ఎన్నికైన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పంకజ్ చౌదరి కూడా తన కొత్త టీమ్‌ను ప్రకటించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రివర్గం నుండి ఉద్వాసనకు గురయ్యే సీనియర్ నేతలను జాతీయ స్థాయిలో నితిన్ నవీన్ టీమ్‌లోకి తీసుకునే చాన్స్ ఉంది. దీనివల్ల ప్రభుత్వంలో బాధ్యతలు తగ్గినా.. పార్టీ పరంగా వారికి తగిన గౌరవం ఇచ్చినట్లు అవుతుందని బీజేపీ భావిస్తోంది. అలాగే మోదీ 3.0 లో ఉన్న మిత్రపక్షాల సూచనల మేరకు కేంద్ర మంత్రివర్గంలో మార్పులు ఉంటాయి. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, బీహార్ రాష్ట్రాల నుంచి మిత్రపక్షాల నేతలకు కేబినెట్‌లో మరికొన్ని కీలక పదవులు దక్కే అవకాశాలు ఉన్నాయి.

### 12 ఏళ్ల పాలన.. దేశవ్యాప్తంగా బీజేపీ భారీ ఉత్సవాలు..

కేంద్రంలో మోదీ సర్కార్ 12 ఏళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకుంటున్న సందర్భంగా జూన్ 5 నుంచి 21 వరకు "12 ఏళ్ల విశ్వాసం–వికాసం–జన సంక్షేమం" పేరిట దేశవ్యాప్తంగా భారీ ఎత్తున వేడుకలు నిర్వహించాలని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నవీన్ రాష్ట్రాల అధ్యక్షులను ఆదేశించారు. జూన్ 8, 9 తేదీల్లో ఢిల్లీలో భారీ మీడియా సంవాద్ కార్యక్రమం, జూన్ 11, 12 తేదీల్లో ఎన్డీయే ముఖ్యమంత్రులు, మంత్రుల ప్రత్యేక సమావేశం జరగనుంది. ప్రత్యేక జనసంపర్క ప్రచారంలో భాగంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఎంపీలు, ఎమ్మెల్యేలు ఒక రోజంతా గడపనున్నారు. మూడు రోజుల పాటు జన సంక్షేమ శిబిరాలు నిర్వహించి ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల నమోదు కోసం ప్రత్యేక డ్రైవ్‌లు చేపడతారు.

జూన్ 5న అమ్మ పేరుతో ఒక మొక్క కార్యక్రమాన్ని, జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రతి మండలంలో భారీగా నిర్వహించనున్నారు. ప్రస్తుతం దేశంలో ఉన్న ఇంధన సంక్షేమ పరిస్థితుల దృష్ట్యా నేతలు వ్యక్తిగత కాన్వాయ్‌లు కాకుండా కార్ పూలింగ్ లేదా ప్రజా రవాణాను వాడాలని అధిష్ఠానం కఠిన ఆదేశాలు జారీ చేసింది. అలాగే కేవలం స్వదేశీ ఉత్పత్తులనే ప్రోత్సహించాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసింది.



# నదిలో మునిగి ఒకే కుటుంబంలోని 8 మంది మృతి

హైదరాబాద్, మే 24 (ప్రభాత ఉదయం)

ఉత్తర కన్నడ జిల్లాలో ఘోరం– నీటిలో మునిగి 8 మంది దుర్మరణం– వెంకటాపుర నదిలో ఒక్కసారిగా నీటి మట్టం పెరగడమే కారణం

కర్ణాటకలోని ఉత్తర కన్నడ జిల్లా భట్కల సమీపంలోని తత్తెహక్కలు నదిలో నత్తగుల్లల సేకరణ కోసం దిగిన ఒకే కుటుంబానికి చెందిన 11 మంది గల్లంతయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. ఈక్రమంలో 8 మంది మృతదేహాలను వెలికితీశారు. మృతులందరినీ భట్కల తాలూకా సిరాలి గ్రామానికి చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. మిగిలిన వారి ఆచూకీ కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ఈ విషాద ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం (ఎక్స్‌గ్రేషియా) ప్రకటించారు.

"ఉత్తర కన్నడ జిల్లాలోని నదీతీర ప్రాంత ప్రజలు సీజనల్‌గా ఇలా గుల్లలు సేకరిస్తుంటారు. అదే విధంగా శిరాలీ గ్రామానికి చెందిన సుమారు 14 మంది నత్తగుల్లల (కప్పగుల్లలు) సేకరణ కోసం నదిలోకి దిగారు. అయితే వారు నీటి మట్టాన్ని సరిగ్గా అంచనా వేయకుండా నదిలో లోతైన ప్రాంతంలోకి వెళ్లినట్లు తెలుస్తోంది. ఆ సమయంలో ఒక్కసారిగా నీటి ప్రవాహం పెరగడంతో ఒకరిద్దరు కొట్టుకుపోయారు. దీనితో వారికి రక్షించేందుకు మరికొందరు నదిలోకి దూకారు. కానీ వారు కూడా బలమైన నీటి ప్రవాహంలో చిక్కుకుపోయారు. ఇప్పటి వరకు 8 మంది మృతదేహాలను వెలికితీశాం. మిగిలిన వారి కోసం గాలింపు చర్యలు జరుగుతున్నాయి" అని పోలీసులు తెలిపారు.

### మృతుల వివరాలు

మృతులను ఉమేశ్ మంజునాథ్ నాయక్ (40), లక్ష్మి మహాదేవ్ నాయక్ (42), లక్ష్మి జట్టప్ప నాయక్ (30), లక్ష్మి అప్పన్న నాయక్ (60), లక్ష్మి శివరామ్ నాయక్ (49), జ్యోతి మస్తమ్మ నాయక్ (34), మాలతి నాయక్ (38), మస్తమ్మ నాయక్ (60)గా గుర్తించారు. ఇక నీటి ప్రవాహంలో చిక్కుకున్న నాగరత్న, మహాదేవిలను రక్షించి, వారిని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. రెస్క్యూ సిబ్బంది, పోలీసు బృందాలు, స్థానికులు నదిలో ముమ్మరంగా గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు. ఒకే కుటుంబానికి చెందిన 8 మంది చనిపోవడంతో స్థానికంగా విషాద ఛాయలు అలముకున్నాయి.

### ప్రమాదానికి గల కారణాలు ఏంటి?

ఈ ప్రాంతంలో కురిసిన వర్షాల కారణంగా నదిలీ ప్రవాహ ఉద్ధృతి ఒక్కసారిగా పెరిగిందని, గుల్లలను సేకరిస్తూ నదిలోని లోతైన ప్రాంతాల్లోకి వెళ్లిన పలువురు ఈ ప్రవాహంలో చిక్కుకొని కొట్టుకొనిపోయారని పోలీసులు పేర్కొన్నారు. "చేపల వేటలాగే, నత్తగుల్లలు సేకరణ అనేది కొందరికి జీవనోపాధి కల్పించే ఒక వృత్తిగా ఉంది. మునిగిపోయిన వారిలో చాలా మందికి ఈ పనిలో మంచి అనుభవం ఉంది. వారిలో చాలా మందికి ఈత కూడా వచ్చు. అందుకే ప్రమాదానికి గల కారణాలపై ఇంకా నిర్ధరించాల్సి ఉంది" అని పోలీసులు తెలిపారు.

### ప్రభుత్వ సాయం ప్రకటన

ఈ ఘటనపై ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఎక్స్ వేదికగా స్పందిస్తూ, "అత్యంత విషాదకరమైన, బాధాకరమైన ఘటన ఇది. దీని గురించి తెలిసిన తర్వాత తీవ్ర మానసిక వేదనకు గురయ్యాను. మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను. మానవతా దృక్పథంతో ఈ ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ఒక్కొక్కరికి రూ.5 లక్షలు చొప్పున పరిహారం అందిస్తాం. ఇక గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. వారు క్షేమంగా తిరిగి రావాలని దేవుడిని ప్రార్థిద్దాం" అని అన్నారు.

## కీవ్‌పై.. 'ఒరెష్నిక్' హైపర్ సోనిక్ క్షిపణితో

# రష్యా దాడి!



మొదటి పేజీ తరువాయి

మండిపడ్డారు. సాధారణ పౌరులే లక్ష్యంగా రష్యా భారీ డ్రోన్, క్షిపణి దాడులకు తెగబడిందని.. అందులో శక్తిమంతమైన హైపర్ సోనిక్ 'ఒరెష్నిక్' క్షిపణులను ప్రయోగిస్తోందని ఆరోపించారు. అయితే, దీనిపై ఇప్పటి వరకు రష్యా స్పందించలేదు.

### ఏమిటీ ఒరెష్నిక్ క్షిపణి..?

ఒరెష్నిక్ అనేది హైపర్ సోనిక్ బాలిస్టిక్ క్షిపణి. రష్యా అత్యాధునిక క్షిపణుల్లో ఒకటైన ఈ మిస్సైల్.. గంటకు 13,000 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించగలదు. అంటే ధ్వని వేగం కంటే 10 రెట్లు వేగంగా దూసుకెళ్తుంది. ఈ క్షిపణి అణు వార్‌హెడ్‌లను మోసుకెళ్లగలదు.

యూరప్‌లోని అన్ని దేశాలు ఈ క్షిపణి పరిధిలోకి వస్తాయని , దీన్ని అడ్డుకునే సామర్థ్యం గల ఆయుధమేదీ లేదని రష్యా గతంలో ప్రకటించింది. తొలిసారిగా దీనిని 2024 నవంబరులో ఉక్రెయిన్ నగరమైన డినిప్రోలోని ఓ ఫ్యాక్టరీ మీద రష్యా ప్రయోగించింది. అప్పట్లో అది అభివృద్ధి దశలోనే ఉంది. ఇటీవలే దీన్ని పూర్తిస్థాయిలో సిద్ధం చేసినట్లు సమాచారం. ఉక్రెయిన్‌లోని పశ్చిమ లీవ్ ప్రాంతంలో రష్యా రెండోసారి ఈ క్షిపణి ఉపయోగించగా.. తాజాగా కీవ్ రీజియన్‌పై మూడోసారి ప్రయోగించింది.

# కర్ణాటకపై సీఎం విజయ్ చూపు..

మొదటి పేజీ తరువాయి

చేస్తున్నట్లు తెలుస్తోంది.ఐటీ హబ్ బెంగళూరు నగరంలో స్థానిక కన్నడిగులతో పాటు లక్షలాది మంది తమిళ ప్రజలు దశాబ్దాలుగా నివసిస్తున్నారు. అంతేకాకుండా, నటుడిగా విజయ్‌కు కర్ణాటక వ్యాప్తంగా, ముఖ్యంగా బెంగళూరులో భారీ సంఖ్యలో అభిమాన సంఘాలు, బలమైన ఫాలోయింగ్ ఉంది. ఇటీవల తమిళనాడు ఎన్నికల్లో టీవీకే సాధించిన చారిత్రాత్మక విజయాన్ని బెంగళూరులోని విజయ్ అభిమానులు పెద్ద ఎత్తున వేడుకలు జరుపుకుని తమ మద్దతును చాటుకున్నారు. ఈ సానుకూలతలను ఓట్లుగా మార్చుకుని, అక్కడి స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ అదృష్టాన్ని పరీక్షించుకోవాలని టీవీకే అధిష్ఠానం భావిస్తున్నట్లు ఇన్‌సైడ్ టాక్ నడుస్తోంది.

కర్ణాటక రాజకీయాల్లోకి టీవీకే ఎంట్రీ ఇస్తుందనే వార్తలు బెంగళూరు రాజకీయ వర్గాల్లో ఇప్పుడే ప్రకంపనలు సృష్టిస్తున్నప్పటికీ... దీనిపై విజయ్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. పార్టీని ఇతర దక్షిణాది రాష్ట్రాలకు విస్తరించే వ్యూహంలో భాగంగానే ఈ ముందడుగు ఉండబోతోందని, త్వరలోనే బెంగళూరు ఎన్నికల పోటీపై టీవీకే స్పష్టత ఇచ్చే అవకాశం ఉందని పరిశీలకులు అంచనా వేస్తున్నారు.



# భగ.. సెగ!

మొదటి పేజీ తరువాయి

గోడల నుంచి, భూమి నుంచి పైకి ఉబికి వస్తూనే ఉంది. గాలి ఆడక, ఉక్కపోతతో రాత్రిళ్లు కూడా ఊపిరాడకుండా చేస్తోంది. మనుషులే కాదు.. మూగజీవాలు కూడా తట్టుకోలేకపోతున్నాయి. రోజూ లక్షల కోళ్లు చనిపోతున్నాయ్. బర్డ్‌ఫ్లూ కంటే ఎక్కువ నష్టం తీసుకొచ్చింది ఈ ఎండాకాలం. ఒక్క ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోనే రెండు రోజుల్లో 10 లక్షల కోళ్లు చనిపోయాయ్. తూర్పుగోదావరి జిల్లాలో లక్షలాది కోళ్ల ప్రాణాలు కోల్పోయి, పౌల్ట్రీ పరిశ్రమకు 54 కోట్ల రూపాయల నష్టం వాటిల్లింది. మే 27 వరకు వాతావరణ శాఖ 'రెడ్ అలర్ట్' ప్రకటించింది. అంటే.. దివాకరుడు మరి కొన్ని రోజులు తన అగ్ని తాండవాన్ని ఆపనని హెచ్చరిస్తున్నాడు!

సూర్యారావ్ వార్నింగ్‌ను తేలిగ్గా తీసుకోవద్దు. అన్నాడంటే చేస్తాడంతే. నిర్లక్ష్యంగా ఉండి, ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల మధ్యలో బయటకు వస్తే ప్రాణాలతో చెలగాటం ఆడడమే. సో, ఆ ఐదు గంటలు ఇల్లు దాటకండి, లేదా నీడ పట్టున ఉండండి. సూర్యుడి కంటికి దొరికితే వడదెబ్బ గ్యారంటీ. దాహం వేసినా, వేయకపోయినా ప్రతి అరగంటకు నీళ్లో, మజ్జిగో, ఓఆర్ఎస్ తాగుతూనే ఉండండి. ఒక్కోసారి నీడలో ఉన్న వాళ్లకి కూడా వడదెబ్బ తప్పదు. ఏదేమైనా, ఇది ప్రకృతి ఇస్తున్న ఓ హెచ్చరిక. అప్రమత్తంగా ఉండడం ఒక్కటే ప్రాణాలకు రక్ష.

ఆంధ్రాలో ఎండలు రికార్డు స్థాయికి చేరాయి. ఆదివారం (మే 24) ఈ సీజన్లోనే అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.మరో 3 రోజుల పాటు ఇదే తీవ్రత కొనసాగే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. ఆదివారం చిట్యాల (తూర్పుగోదావరి) 48.3°C (ఈ సీజన్లోనే అత్యధికం) నమోదు అయింది.

# తిరుమల కిట.. కిట!

మొదటి పేజీ తరువాయి

గుడి వరకు కిలోమీటర్ల మేర విస్తరించాయి. కంపార్ట్‌మెంట్‌లన్నీ నిండిపోవడంతో, అధికారులు శనివారం మధ్యాహ్నం నుంచి కొత్త భక్తులను క్యూలైన్లలోకి అనుమతించడాన్ని తాత్కాలికంగా నిలిపివేశారు. రద్దీ తగ్గిన తర్వాతే క్యూలైన్లలోకి రావాలని మైకుల ద్వారా భక్తులకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ సాంకేతికత ద్వారా అధికారులు భక్తుల రద్దీని నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. నడకమార్గాలు, వాహనాల ద్వారా వచ్చేవారిని అంచనా వేస్తూ ఎక్కడికక్కడ బారికేడ్లు ఏర్పాటు చేశారు. క్యూలైన్లలో గంటల తరబడి వేచి ఉన్న భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేసింది. నిరంతరాయంగా అన్నప్రసాదాలు, పాలు, మజ్జిగ, తాగునీరు పంపిణీ చేస్తోంది. వేసవి సెలవులు ముగిసే వరకు తిరుమలలో ఇదే రద్దీ కొనసాగే అవకాశం ఉన్నందున, భక్తులు టీటీడీ అధికారులకు సహకరించాలని, తగిన ప్రణాళికతో రావాలని అధికారులు కోరుతున్నారు.

# తిరుపతిలో ఉద్రిక్తత

మొదటి పేజీ తరువాయి

తిరుపతిలోని శిల్పారామం సమీపంలో భారీ ఉద్రిక్తత చోటుచేసుకుంది. తిరుమల పవిత్రతను దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేశారంటూ టీటీడీ మాజీ చైర్మన్, వైసీపీ నేత భూమన కరుణాకర్‌రెడ్డిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ హిందూ సంఘాల ప్రతినిధులు, సాధువులు ఆయన ఇంటి ముట్టడికి ప్రయత్నించారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు నిరసనకారులను మధ్యలోనే అడ్డుకోవడంతో ఇరువర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. తమ శాంతియుత నిరసనను అడ్డుకోవడంపై హిందూ ప్రతినిధులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఒక ప్రముఖ సాధువు మాట్లాడుతూ... తిరుమల అనేది రాజకీయాలకు అతీతమైన పరమ పవిత్ర క్షేత్రమని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది హిందువుల సెంటిమెంట్‌తో ముడిపడి ఉందని గుర్తుచేశారు. అదృష్టం కొద్దీ రెండుసార్లు టీటీడీ చైర్మన్‌గా పనిచేసే అవకాశం వచ్చినప్పటికీ, భూమన శ్రీవారి సేవను విస్మరించి తిరుమలను రాజకీయం కోసం వాడుకుంటున్నారని మండిపడ్డారు. ఆయన చేసిన తప్పులకు గానూ వేంకటేశ్వరస్వామికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కాగా, సాధువులు రోడ్డుపైకి వస్తే దాడి చేసేందుకు వైసీపీ శ్రేణులు కుట్ర పన్నాయని హిందూ సంఘాల నేతలు ఆరోపిస్తున్నారు.

# ప్రొఫెసర్ నాగేశ్వర్‌పై కేసులు ఎత్తివేయండి


హైదరాబాద్, మే 24 (ప్రభాత ఉదయం)

జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, కూటమి ప్రభుత్వంపై ప్రముఖ రాజనీతి విశ్లేషకుడు ప్రొఫెసర్ కె. నాగేశ్వర్ చేసిన వ్యాఖ్యలు రెండు తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర రాజకీయ దుమారం రేపిన సంగతి తెలిసిందే. వైసీపీ అధినేత జగన్‌ను అరెస్ట్ చేయాలంటూ పవన్ కల్యాణ్ కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కోరినట్టు... జగన్ మనకు లాంగ్ టైమ్ ఫ్రెండ్, ఆయనతో స్నేహంగా ఉండాలని పవన్ కు అమిత్ షా చెప్పినట్టు ప్రొఫెసర్ నాగేశ్వర్ చేసిన కామెంట్స్‌ను జనసేన పార్టీ తీవ్రంగా తప్పుబట్టింది. ఆయన వైసీపీకి తొత్తుగా మారి అవాస్తవాలు మాట్లాడుతున్నారంటూ సోషల్ మీడియాలో జనసైనికులు పెద్ద ఎత్తున విమర్శలు గుప్పించడమే కాకుండా, ఏపీలోని పలు పోలీస్ స్టేషన్లలో ఆయనపై ఫిర్యాదులు చేయడంతో కేసులు కూడా నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో, తీవ్ర ఒత్తిడి ఎదుర్కొన్న ప్రొఫెసర్ నాగేశ్వర్, తాను చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు బేషరతుగా ప్రకటించారు. అయినప్పటికీ ఆయనపై నమోదైన కేసులను ఏపీ పోలీసులు ఇంకా కొనసాగిస్తుండడంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై తాజాగా తెలంగాణ మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు స్పందించారు. ఎక్స్ వేదికగా ఆయన ఏపీ ప్రభుత్వ తీరును తప్పుబడుతూ ఒక పోస్ట్ చేశారు. ప్రొఫెసర్ నాగేశ్వర్ తన వ్యాఖ్యలను బేషరతుగా ఉపసంహరించుకున్నట్లు ప్రకటించిన తర్వాత కూడా, కక్షపూరిత ధోరణితో ఆయనపై కేసులు నమోదు చేసి వేధించడం ఎంతమాత్రం సరికాదని హరీశ్ రావు హితవు పలికారు. భావప్రకటనా స్వేచ్ఛను గౌరవించాలని, ప్రొఫెసర్‌పై పెట్టిన అన్ని కేసులను ఏపీ ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. హరీశ్ రావు చేసిన ఈ ట్వీట్‌పై ఏపీ ప్రభుత్వం, జనసేన శ్రేణులు ఎలా స్పందిస్తాయో వేచి చూడాలి.

# ఘనంగా మేకల దామోదర్ రెడ్డి, వనితా దామోదర్ రెడ్డిల 31వ వివాహ వార్షికోత్సవ వేడుకలు



పెళ్లి రోజు సందర్భంగా పూల దండలు మార్చుకుంటున్న మేకల దామోదర్ రెడ్డి, వనితా దామోదర్ రెడ్డి లు



పెళ్లి రోజు సందర్భంగా......



మేకల దామోదర్ రెడ్డి, వనితా దామోదర్ రెడ్డి లను సన్మానిస్తున్న ఆత్మీయులు



పెళ్లి రోజు సందర్భంగా దండలు మార్చుకుంటున్న దంపతులు

## ఆత్మీయ మిత్రుల సమక్షంలో సంబరాలు

**బుద్వేల్, మే 25 (ప్రభాత ఉదయం)**

ఆత్మీయులు, సీనియర్ పాత్రికేయులు, ప్రభాత ఉదయం దినపత్రిక మేనేజింగ్ డైరెక్టర్, తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీ యూ డబ్ల్యూ జె) రాజేంద్రనగర్ మండల అధ్యక్షులు మేకల దామోదర్ రెడ్డి 31వ వివాహ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం హైదర్ గూడ లోని ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి. మేకల దామోదర్ రెడ్డి సతీమణి, బీజేపీ మహిళా మోర్చా రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మేకల వనితా దామోదర్ రెడ్డి లు పెళ్లి రోజు సందర్భంగా పూల దండలు మార్చుకున్నారు. ఆత్మీయ మిత్రులు, సహచర పాత్రికేయులు, వారి కుటుంబ సభ్యులు కలసి మేకల దామోదర్ రెడ్డి దంపతులను శాలువాతో సన్మానించి కేక్ కట్ చేయించారు. మంచి మనసున్న మేకల దామోదర్ రెడ్డి దంపతులు కల కాలం ఆయురారోగ్యాలతో, ఐస్వర్యాలతో, సుఖ సంతోషాలతో విలసిల్లాలని భగవంతుణ్ణి ప్రారించారు. దామోదర్ రెడ్డి కుమార్తె డాక్టర్ అఖిల వారి కుటుంబ సభ్యుల ను, కుమారుడు చరణ్ రెడ్డి వారి బంధువులను దేవుడు దీవించాలని ప్రార్ధన చేశారు. దామోదర్ రెడ్డి దంపతులను సన్మానించిన వారిలో పాత్రికేయులు అప్పారెడ్డి గూడెం భీమయ్య - మాధవి, మెక్కొండ సుభద్ర ప్రేమ్ రాజ్, బుడిగెల బాబు రావు - రంజిత, కుమార్తె శ్రీ చైత్ర, వర్కాల చందు - రాధిక, కుమారులు శ్రేయాన్, ఆర్ధిక్, గద్దె యాదగిరి - లక్ష్మీ, కోరని మహేష్ - సుష్మా, కుమారులు లిటిల్, లడ్డు, మోక్షిత లు పాల్గొన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం కు చెందిన పలువురు పాత్రికేయులు, మీడియా ప్రతినిధులు దామోదర్ రెడ్డి కి పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలియ చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి

## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) పై పార్టీ కార్యకర్తలు, నాయకులు దృష్టి పెట్టాలి

**బుద్వేల్, మే 24 (ప్రభాత ఉదయం)**

రాజేంద్రనగర్ నియోజకవర్గంలో జరుగుతున్న స్పెషల్ ఇం టెన్సివ్ రివిజన్ (సర్) ప్రక్రియ సజావుగా జరిగేటట్లు భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు దృ ష్టి సారించాలని మాజీ మంత్రి, సర్ బీజేపీ జోనల్ ఇంచార్జి మర్రి శశిధర్ రెడ్డి అన్నారు. అత్తాపూర్ సర్కిల్ ఉప్పర్ పల్లి లో గల పీఆర్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సర్ ప్రక్రియ లో బూత్ లెవల్ ఆఫీసర్లు కీలక పాత్ర పోషిస్తారని, బూత్ లెవల్ ఆఫీసర్లు (బీఎల్ఓ) లు ఇంటింటికి మూడు సార్లు వెళ్లి ప్రతి ఓటరు వివరాలను వ్యక్తిగతంగా ధృవీకరిస్తారన్నారు. ఇప్పటికే ఓటరు గా ఉన్న వారు తమ వివరాలను ధృవీకరించుకోవడానికి, కొత్త ఓటర్లు నమోదు చేసుకోవడానికి ఫారం- 6 నింపాలన్నారు. లేదా తొలగించడానికి, మార్పులు చేసుకోవడానికి దరఖాస్తు ను పూర్తి చేసి ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు వై.శ్రీధర్, ఎన్ మల్లారెడ్డి, తోకల శ్రీనివాస్ రెడ్డి, ఎం కొమురయ్య, బొక్క బాల్ రెడ్డి, ఎస్ విజయ్ కుమార్, మేకల వనితా రెడ్డి, కోరని సదానంద్. కాడెం సుధాకర్, పద్మావతి, సరితా రెడ్డి, అనురాధ, కవిత, స్వప్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న బీజేపీ నాయకులు




సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర నాయకులు తోకల శ్రీనివాస్ రెడ్డి

## తనను భయపెట్టాలనుకుంటే భయపడను... నీ కబ్జాలన్నింటిని భయటకు తీస్తా: బీజేపీ నాయకులు తోకల శ్రీనివాస్ రెడ్డి

**బుద్వేల్, మే 24 (ప్రభాత ఉదయం)**

మా తాతల కాలం నుంచి స్వంత ఆస్తిగా వస్తున్న అప్ప చెరువు పై హైడ్రా కమిషనర్ కు ఫిర్యాదు చేస్తే శంషాబాద్ భూ కబ్జాల విషయంలో తనకు అడ్డు రారనే ఆలోచన లో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఉన్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి గుర్తు చేశారు. ఆదివారం ఉప్పర్ పల్లి లో జరిగిన సమావేశం అనంతరం ఆయన మీడియా తో మాట్లాడారు. 17 సంవత్సరాలుగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యేగా ఉన్న వ్యక్తి ఇప్పుడు చెరువులు కబ్జా అవుతున్నాయని ఫిర్యాదు చేస్తున్నారంటే నన్ను భయపెట్టడానికే ఆయన ఈ పని చేస్తున్నట్లు అనిపిస్తుందన్నారు. మా స్వంత భూములపై ఫిర్యాదు చేస్తే ఆయన చేసే కబ్జాలకు అడ్డురారని అనుకుంటున్నారని వాపోయారు. ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ హైడ్రా కు ఫిర్యాదు చేయాలనుకుంటే కాటేదాన్ టీఎన్జీవోస్ కాలనీలోని వెయ్యి గజాల పార్కు స్థలంలో నిర్మించిన అపార్ట్మెంట్ పై ఫిర్యాదు చేయాలని, అది ఎలా సేల్ డీడ్ చేసుకున్నారో.. తెలుపాలన్నారు. సర్వే నెంబరు 156/1 లో ప్రభుత్వ భూములను అక్రమంగా లే అవుట్ చేసిన విషయంపై విర్యాదు చేయాలన్నారు. మాంసిమియా గూడ లో శంషాబాద్ రైతుల భూములను అక్రమంగా లాక్కుని గోదాముల నిర్మాణం చేసిన విషయంపై ఫిర్యాదు చేయాలన్నారు. పల్లె చెరువు ను మినీ ట్యాంక్ బండ్ గా మార్చడానికి హైడ్రా కమిషనర్ కు లేఖ ఇవ్వాలన్నారు. రాజేంద్రనగర్ నియోజకవరంలో కబా కు గురైన చెరువులు. ప్రభుత్వ భూములు. పార్కు స్థలాల విషయంలో ఊరుకునేది లేదని. ఎప్పటికైన వాటిపై ఫిర్యాదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకునేటట్లు చూస్తానన్నారు. సమావేశంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

### అమెరికా వెళ్తున్న రెవరెండ్ డాక్టర్ కె నతానియేల్ కుటుంబ సభ్యులకు

# శుభాకాంక్షలు తెలిపిన స్నేహితులు, బంధువులు



రెవరెండ్ డాక్టర్ కె నతానియేల్, సిస్టర్ జయశ్రీ లను కలసి పుష్ప గుచ్చం అందచేస్తున్న స్నేహితులు ఎం గంగాధర్, అప్పారెడ్డి గూడెం భీమయ్య, మాధవి, శశాంక్ లు

**బుద్వేల్, మే 24 (ప్రభాత ఉదయం)**

అమెరికా లో ఉన్నత విద్యాభ్యాసం చేస్తున్న కుమారుడు జాన్ వెస్లీ, కుమార్తె జాయిస్ నిస్సి ల దగ్గరకు తల్లి తండ్రులు రెవరెండ్ డాక్టర్ కె నతానియేల్, సిస్టర్ జయశ్రీ లు ఆదివారం రాత్రి బయలు దేరి వెళ్ళారు. వారిని బంధువులు, కుటుంబ సభ్యులు కలసి శుభాకాంక్షలు తెలియచేశారు. సోదరులు కోరని నరేష్ వారి కుటుంబ సభ్యులు, ఇతర బంధువులతో పాటు స్నేహితులు ఎం గంగాధర్, అప్పారెడ్డి గూడెం భీమయ్య, మాధవి, శశాంక్ లు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.



అమెరికా వెళ్తున్న రెవరెండ్ డాక్టర్ కె నతానియేల్, ఆయన సతీమణి సిస్టర్ జయశ్రీ







గ్లోబల్ డే ఆఫ్ ప్రేయర్ (ప్రపంచ ప్రార్థన దినోత్సవం) సందర్భంగా ఆదివారం రాజేంద్రనగర్ నియోజకవర్గం ఉప్పర్ పల్లి లో గల హోరేబు ప్రార్థన మందిరం లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చర్చ్ పాస్టర్ రెవరెండ్ పి స్వర్ణ కుమార్, సిస్టర్ అనురాధ ల ఆధ్వర్యంలో ఈ ప్రార్థనలు జరిగాయి. ఈ సందర్భంగా ప్రపంచ దేశాలతో పాటు భారత దేశం, తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ల కోసం ప్రార్థన లు చేశారు. దేశ నాయకులు, పాలకులకు మంచి ఆలోచనలు ఇవ్వాలని, వారికి మంచి ఆరోగ్యం ప్రసాదించాలని ప్రయత్నాలలో గుర్తు చేసుకున్నారు. దేశంలో ఉన్న సంఘాలు, సేవకులకు కాపుదల అనుగ్రహించాలని యేసయ్య కు ప్రార్థనలు చేశారు.



సరిత తిరుపతయ్య దంపతులను సన్మానిస్తున్న కురుమ సంఘం ప్రతినిధులు

## గొర్రెలు,మేకల అభివృద్ధి సహకార సమాఖ్య ఛైర్మన్‌సరిత తిరుపతయ్యకు శుభాకాంక్షలు తెలిపిన కురుమ సంఘం నాయకులు

**రాజేంద్రనగర్,మే24(ప్రభాత ఉదయం)**

తెలంగాణ గొర్రెలు,మేకల అభివృద్ధి సహకార సమైఖ్య చైర్మెన్ ను హైదరాబాద్ పాలమూరు కురుమ సంఘం జంటనగరాల అధ్యక్షులు,కాటేదాన్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్,ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు మందారం కృష్ణల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం ప్యానెల్ 2 తరుపున బాధ్యతలు స్వీకరించిన సరిత తిరుపతియ్యకు వారి కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.అలాగే రాబోవు 27,28వ తేదీల్లో బక్రీద్ పండుగ సందర్భంగా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా నుండి వచ్చి గొర్రెల వ్యాపారం చేసుకుని గొర్ల కాపర్లకు అనేక విధాలుగా అక్కడ ఉన్న స్థానికులు ఇబ్బందులు సమస్యలు వారికి వివరించారు.ఈ మేరకు వారు సానుకూలంగా స్పందించారు.ఏసీపీకి ఫోన్ చేసి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో కురుమ సంఘం ప్యానెల్ 2 నాయకులు దొడ్డి శ్రీనాథ్,కారికే సత్యనారాయణ,మాదారం కృష్ణ,కాటేదాన్ డివిజన్ అధ్యక్షులు,మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్,చిన్న పల్లి సురేష్,అశోక్,అడికే సంతోష్,కారికే సాయి,రమేష్ కురుమ, పూజారి ప్రవీణ్,ఐలేష్,ఉప్పల్ శ్రీను,పోచయ్య,శ్రీనివాస్, రాజు,రవి, ఆనంద్,శంకర్, శేఖర్,కిరణ్,నరేష్,రిషి,రామ్,కురుమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ నాగేశ్వరరావును వేధించడం బాధాకరం..

### ఖండించిన ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బొడ్డు శ్రీధర్

**రాజేంద్రనగర్,మే24(ప్రభాత ఉదయం)**



విద్యావేత్త రాజకీయ జ్ఞాని,రాజకీయ విశ్లేషకుడు,మాజీ ప్రజా ప్రతినిధి,దేశంలోనే గర్వించదగ్గ ముఖ్యమైన సీనియర్ పాత్రికేయుడు,పార్టీలకతీతంగా సమాజంలో ఉన్న అన్ని ప్రజాసంఘాల మద్దతుతో ఎమ్మెల్సీగా గెలిచి ప్రజలకు మంచి చేసిన వ్యక్తి ప్రొఫెసర్ నాగేశ్వరరావు అని,అలాంటి వ్యక్తిని ఆంధ్రప్రదేశ్లోని కొందరు వేధించడాన్ని ఖండిస్తున్నామని ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బొడ్డు శ్రీధర్ స్పష్టం చేశారు.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ..అధికార ప్రతిపక్ష రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా సిద్ధాంతపరమైన విశ్లేషణాత్మకమైన రాజకీయ విమర్శలను భారతదేశ చట్టాల పరిధిలో విమర్శిస్తూ అంతిమంగా ప్రజలకు మంచి చేయాలని చూసే గొప్ప మనిషి అని వ్యాఖ్యానించారు.మంచి జరగాలనే గొప్ప సంకల్పంతో ప్రతినిత్యం ప్రజా సమస్యల మీద పోరాటం చేస్తున్న పోరాట యోధుడని కొనియాడారు.ప్రొఫెసర్ నాగేశ్వరరావు ఏ రోజు కూడా బయటికి వచ్చి తాను వైశ్యున్ని అని ఎప్పుడు చెప్పలేదని,కులం ఇంటిలో ఉంచి బయట కేవలం సమాజం అనే కులంతో బతుకుతున్న గొప్ప వ్యక్తి అని,ఇలాంటి వ్యక్తిని వేధించడం కూడా సమాజానికి మంచి కాదన్నారు.ఈ విషయమై ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం స్పందించి సోషల్ మీడియా వేదికగా వేధిస్తున్న అల్లరి మూకల మీద చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

## హిమాయత్ సాగర్ ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లలో అక్రమ బోర్‌వెల్లపై జలమండలి చర్యలు

### రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు

### ఎఫ్‌టీఎల్ నంబర్లు 33, 34 వద్ద రెండు అక్రమ బోర్‌వెల్లు గుర్తింపు

### భవిష్యత్తులో అక్రమాలపై కఠిన చర్యలకు అధికారులకు ఆదేశాలు

**రాజేంద్రనగర్, మే 24(ప్రభాత ఉదయం)**




జలమండలి దృష్టికి హిమాయత్ సాగర్ సరస్సు ఎఫ్‌టీఎల్ ,బఫర్ జోన్ పరిధిలో కొందరు వ్యక్తులు అక్రమంగా బోర్‌వెల్లు తవ్వి భూగర్భ జలాలను వాణిజ్య అవసరాల కోసం ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్న విషయం వచ్చిన నేపథ్యంలో జలమండలి చర్యలు ప్రారంభించింది.ఈ మేరకు హిమాయత్ సాగర్ గ్రామ సమీపంలోని ఎఫ్‌టీఎల్ నంబర్లు 33, 34 పరిధిలో తనిఖీలు నిర్వహించగా, అక్రమంగా ఏర్పాటు చేసిన రెండు బోర్‌వెల్ లు, నీటి సరఫరా వ్యాపారానికి వినియోగిస్తున్న ఒక నిల్వ ట్యాంక్‌ను గుర్తించారు.ఈ వ్యవహారంపై సంబంధిత వ్యక్తి బుచ్చిబాబుపై రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్‌లో అక్రమ వాణిజ్య నీటి కార్యకలాపాలు నిర్వహించినందుకు భారతీయ న్యాయ సంహిత (దీఝా) సెక్షన్ 303(2) ప్రకారం ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.అలాగే, భవిష్యత్తులో హిమాయత్ సాగర్ ఎఫ్‌టీఎల్ మరియు బఫర్ జోన్‌లలో ఇలాంటి అక్రమ బోర్‌వెల్ల తవ్వకం, భూగర్భ జలాల వినియోగం లేదా వాణిజ్య నీటి సరఫరా కార్యకలాపాలు గుర్తించిన పక్షంలో తక్షణ చర్యలు తీసుకోవాలని మొయినాబాద్, శంషాబాద్ మరియు రాజేంద్రనగర్ మండలాల తహసీల్దార్లకు జలమండలి సమాచారం పంపింది.వాల్టా చట్టం (ఔూూూా ూాఏ)తో పాటు అమల్లో ఉన్న ఇతర చట్టాల ప్రకారం సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలు జారీ చేసినట్లు జలమండలి వెల్లడించింది.

# మహిళ వారోత్సవాలు విజయవంతం చేయాలి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మే 24 (ప్రభాత ఉదయం )**

ఈ నెల 25 నుండి 30 వరకు నిర్వహించనున్న మహిళా వారోత్సవాలు జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి సంబంధిత అధికారులకు సూచించారు. "ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా మహిళా సంక్షేమం, స్వయం సహాయక సంఘాల అభివృద్ధి, పోషకాహారం, బాల్య వివాహాల నిర్మూలన, మహిళల భద్రత, ఉపాధి అవకాశాల పెంపు వంటి అంశాలపై ఈ నెల 25వ తేదీ నుండి 30వ తేదీ వరకు నిర్వహించనున్న మహిళా వారోత్సవాలు నిర్వహణపై జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి, జిల్లా అధికారులు, థీమ్ నోడల్ అధికారులు, తహసిల్దార్ లు , ఎంపీడీవోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలోని అన్ని శాఖలు సమన్వయంతో పని చేసి ప్రతి కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. మహిళా సంఘాల ఆర్థిక సాధికారత, అంగన్‌వాడీ సేవల బలోపేతం, మహిళల భద్రత, బాలికల అభివృద్ధి, వృద్ధ మహిళల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. మే 25 న గ్రామ, మండల స్థాయిలో మహిళా సంఘాల కోసం నిర్మించనున్న ఐ ఎం ఎస్ భవనాలకు భూమిపూజలు, శంకుస్థాపనలు నిర్వహించనున్నారు. అదే రోజు పోషకాహార మిషన్ కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాల ప్రారంభోత్సవాలు, కొత్త భవనాలకు శంకుస్థాపనలు చేపట్టాలని సూచించారు. స్థానికంగా లభించే పోషకాహార పదార్థాలతో ప్రదర్శనలు, వంటల పోటీలు నిర్వహించి పోషకాహారంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని తెలిపారు. గర్భిణీలకు రక్తహీనత పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. మే 26 మహిళా సంఘాలకు ఆర్థిక వనరులు కల్పించే లక్ష్యంతో ఆర్టీసీ బస్సుల ప్రారంభ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. అదే రోజు "బాల్య వివాహ రహిత తెలంగాణ" కార్యక్రమంలో





భాగంగా "బాల్య వివాహం -- బతుకు ఆగం" నినాదంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గ్రామాల్లో బాల్య వివాహాలపై ప్రత్యేక ప్రచారం, హెల్ప్‌లైన్ నంబర్లు 181, 1098 ప్రచారం, గ్రామ పంచాయతీ తీర్మానాల ప్రదర్శన చేపట్టాలని ఆదేశించారు. మే 27 మహిళా సంఘాల ఆదాయ వనరుల పెంపు కోసం సోలార్ ప్లాంట్ల ప్రారంభోత్సవాలు నిర్వహించనున్నారు. మండల సమాఖ్యలు, ఏరియా లెవల్ ఫెడరేషన్ల ప్రత్యేక సర్వసభ్య సమావేశాలు నిర్వహించి వివిధ పథకాల పురోగతిని సమీక్షించాలని సూచించారు. అలాగే ఉద్యోగ ప్రదేశాల్లో మహిళల భద్రతకు సంబంధించిన పోష్ చట్టంపై అవగాహన సదస్సులు, అంతర్గత కమిటీలకు శిక్షణ కార్యక్రమాలు, రాష్ట్రవ-దీశీఇ పోర్టల్‌పై అవగాహన కల్పించాలని తెలిపారు. మే 29 న మహిళా సంఘాలకు రుణమేళాలు, జీవనోపాధి యూనిట్ల గ్రౌండింగ్ కార్యక్రమాలు, పౌల్ట్రీ యూనిట్లు, వ్యవసాయ మరియు స్వయం ఉపాధి పథకాల పంపిణీ చేపట్టాలని ఆదేశించారు. మిగిలిన అర్హ మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు, బాలికలను సంఘాలలో చేర్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. వృద్ధ మహిళా సంఘాలతో పరస్పర సమావేశాలు నిర్వహించి ఆరోగ్యం, ఆర్థిక భద్రత, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. 30 మే 2026:ఉల్లాస్ కార్యక్రమంలో అక్షరాస్యత సాధించిన మహిళలను సన్మానించనున్నారు. స్నేహా బాలికల కోసం మాక్ పార్లమెంట్ కార్యక్రమాలు నిర్వహించి నాయకత్వ లక్షణాలను పెంపొందించాలని సూచించారు. "అమ్మ మాట -- అంగన్‌వాడీ బాట" కార్యక్రమంలో భాగంగా పిల్లల నమోదు, యూనిఫామ్‌ల పంపిణీ, విద్యారంభ ధృవపత్రాల జారీ, అంగన్‌వాడీ కేంద్రాల పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, సంబంధిత శాఖల సిబ్బంది అన్ని కార్యక్రమాలను ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం గా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్మయి, పిడి డిఆర్డిఏ శ్రీలత, పిడి మెప్మా వెంకట నారాయణ, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు, ఎంపీడీఓలు, సిడిపిఓలు, థీమ్ నోడల్ అధికారులు, జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



## క్లాస్‌మేట్ కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన - ధరూర్ జెడ్పి హైస్కూల్ పుర్వ విద్యార్థులు...

**గద్వాల జిల్లా ప్రతినిధి, మే 24(ప్రభాత ఉదయం):**

అయిజ మే 24 :-తమతో పాటు చదువుకున్న క్లాస్‌మెంట్ కుటుంబానికి ఆదుకున్నారు.జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల కేంద్రము లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2008-2009 బ్యాచ్‌కు చెందిన రమేష్ గత నెలలో 15వ తేదీన బెంగుళూరు నుంచి తన స్వగ్రామం అయిన అయిజ మండలం ఉప్పల్ గ్రామానికి వస్తు రైలు ప్రమాదంలో మృతిచెందాడు. ఇంటి పెద్దదిక్కుగా ఉన్న రమేశ్ చనిపోవడంతో ఆయన భార్య,ఒక కుమార్తె,ఇద్దరు అబ్బాయిలు ఆర్థిక ఇబ్బందులు పడుతుండడంతో స్పందించిన క్లాస్‌మేట్స్ తమ వంతు సాయంగా తోటి విద్యార్థుల నుంచి సేకరించిన రూ. 51 వేలను బాధిత కుటుంబానికి అందజేశారు. అందజేశారు. కార్యక్రమంలో 10వ తరగతి క్లాస్ మెంట్స్ ధరూర్ రవి, అల్వాలపాడు దాసు,డాక్టర్ తిమ్మప్ప,గోవర్ధన్,మహేష్, నర్సింహులు, పాగుంట శ్రీను,జయరాజ్, శ్రీనివాస్ మహరాజ్,సంజీవ్,ప్రహ్లాద్,రాము,తిరుమల్,వీరేష్,కుటుంబ సభ్యులు ఉన్నారు.



గ్లోబల్ డే ఆఫ్ ప్రేయర్ లో బైబిల్ సందేశాలను అందచేస్తున్న రెవరెండ్ సూరజ్ పాల్, తర్జుమా చేస్తున్న రెవరెండ్ కె సుందర్ పాల్

## నాడు యేసు క్రీస్తు, నేడు పరిశుద్ధాత్ముడు మనతో ఉన్నాడు

**ప్రపంచ ప్రార్థన దినోత్సవం లో రెవరెండ్ సూరజ్ పాల్**

**బుద్వేల్, మే 24 (ప్రభాత ఉదయం)**

రాజేంద్రనగర్ నియోజకవర్గం అత్తాపూర్ రాక్ చర్చ్ లో ఆదివారం సాయంత్రం గ్లోబల్ డే ఆఫ్ ప్రేయర్ (ప్రపంచ ప్రార్థన దినోత్సవం) ప్రార్థన లు నిర్వహించారు. రాజేంద్రనగర్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రార్థన లలో నేషనల్ ప్రేయర్ మూవ్మెంట్ కు చెందిన రెవరెండ్ సూరజ్ పాల్ బైబిల్ సందేశాలను అందచేశారు. రాజేంద్రనగర్ పాస్టర్స్ ఫెలోషిప్ గవర్నింగ్ బాడీ సభ్యులు రెవరెండ్ కె సుందర్ పాల్ తర్జుమా చేశారు. 2026 సంవత్సరాలకు పూర్వం యేసు ప్రభువు ఈ లోకంలో తన మార్గాన్ని ప్రజలకు తెలియచేశారని, నేడు పరిశుద్ధాత్ముడు మనకు తోడుగా ఉండి దేవుని పని జరిగిస్తున్నారని తెలిపారు. అయితే ఆయన పరిశుద్ధాత్మను మనము పొందుకొనే వారిగా ఉండాలి. ఆ విధమైన ప్రార్థన ప్రతి ఒక్కరూ చేయాలి. ప్రతి ఒక్కరు పరిశుద్ధాత్మతో నింపబడాలని ప్రార్థన చేయాలి అన్నారు. ఈ ప్రార్థన సమావేశంలో పాస్టర్స్ ఫెలోషిప్ గవర్నింగ్ బాడీ సభ్యులు రెవరెండ్ పి స్వర్ణ కుమార్, సీనియర్ పాస్టర్ రెవరెండ్ థామస్ కురియన్, అధ్యక్షులు రెవరెండ్ సీ హెచ్ సునీల్ సామ్యూల్, ప్రధాన కార్యదర్శి పాస్టర్ ప్రణీత్ బాబు, కోశాది కారి పాస్టర్ బట్టు శ్రీకాంత్, సంయుక్త కార్యదర్శి పాస్టర్ సోమారం రాజ్ కుమార్, కమిటి సభ్యులు పాస్టర్ గుంటి డానియల్, పాస్టర్ యేసు రత్నం, బ్రదర్ రాజ్ కుమార్, రెవరెండ్ ఎం విజయ్ కుమార్ లతో పాటు పలువురు పాస్టర్లు, విశ్వాసులు పాల్గొన్నారు

# నేటి నుండి రోహిణి కార్తే ప్రారంభం

**రోహిణి కార్తె వచ్చిన చేతికందని విత్తనాలు**

**అయోమయంలో సీడ్ పత్తి రైతులు**

**ప్రత్యామ్నాయ పంటల వైపు ఆసక్తి**

**గద్వాల జిల్లా ప్రతినిధి, మే 24( ప్రభాత ఉదయం)**

రోహిణి కార్తె వచ్చిందంటే రైతులు వ్యవసాయ పనులకు శ్రీకారం చుడతారు. ఈ సమయంలో ఎండలు మండిపోతున్నప్పటికీ, వర్షాకాలానికి భూమిని సిద్ధం చేసుకోవడం కోసం విత్తనాలు కొనుగోలు చేయడం ప్రారంభిస్తారు. రోహిణి కార్తెలో విత్తనాలను విత్తితే వంగడాలు బలంగా ఉండడంతో పాటు దిగుబడులు అధికంగా వస్తాయన్నది రైతుల ప్రగాఢ నమ్మకం. అందులో భాగంగా ఈ కార్తిలో విత్తనాలను విత్తేందుకు రైతులు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తారు. రోహిణికార్తె జూనె నెల 7తో ముగుస్తుండడంతో పత్తి విత్తనాలను విత్తే పనులను వేగవంతం చేశారు. అయితే నడిగడ్డలో 50,000 ఎకరాలో సీడ్ పత్రి సాగువుతోంది. ఈ మేరకు సీడ్ పత్తి రైతులు కంపెనీలు ఇచ్చే విత్తనాల కోసం ఎదురుచూపులు చూస్తున్నారు. గత యేడాది రికార్డు స్థాయిలో సీడ్ పత్తి సాగు అవడం మార్కెటింగ్ లేక నిలువ ఉండటంతో కంపెనీలు ఈ యేడాది విత్తనాల తక్కువ మొత్తంలో అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే 20శాతం సీడ్ పత్తి విత్తనాలు ఆర్గనైజర్లు పంపిణి చేసినట్లు సమాచారం. మిగిలిన సీడ్ వస్తుందా రాదో తెలియక రైతులు ఆయోమయంలో పడారు. దీంతో రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ అధికారులు పేర్కొన్నారు.

**వామ్మో రోహిణి కార్తె**

రోహిణి కార్తే వచ్చింది అంటే వామ్మో రోహిణి కార్తెలో




ఎండలకు మరో కండ్లు పగిలే ఎండలు ఉంటాయి అనే నానుడి మనలో మెదలాడుతూ ఉంటుంది. నిజమే మరి ఈ నాలుగు నెలల ఎండాకాలంలో ఎండలు తోలి రోజులలో కొద్ది కొద్దికగా ఉగాది నుండి తాపం పెరుగుతుంది. దిన దిన ప్రవర్ధనమానంగా సూర్య భగవానుడు తన ప్రతాపాన్ని మనకు చూపిస్తాడు. మాములుగా ఉండే ఎండల వేడినే తట్టుకోలేమంటే ఎండాకాలంలో చివరి కార్తె అయిన రోహిణిలో ఎండలు దద్దరిల్లుతాయి.

మరి ఈ సంవత్సరం రోహిణి కార్తె ఏలా ఉంటుందో గమనిద్దాం. తేదీ. ఈ సంవత్సరం రోహిణి కార్తే మే 25 న ప్రారంభమై జూన్ 8 వరకు రోహిణి కార్తె ఉంటుంది. రోహిణి కార్తె ఫలితంగా ఈ పక్షం రోజులు అధిక వేడి గాలులు , ఎండ తీవ్రతలు , అగ్ని ప్రమాదాలు , ఉక్కపోతలు ఉంటాయి.

**పాడిదుక్కుల్లోనే విత్తనాలు..**

రోహిణి కార్తెలో విత్తనం నాటితే ఈ సమయంలో మొక్క మొలుస్తుందని, ఆ మొక్కలో రోగనిరోధక శక్తి ఎక్కువగా ఉండి చీడ పీడలను తట్టుకోవడంతో పాటు పంట దిగుబడులు కూడా గణనీయంగా వస్తాయని రైతులు నమ్ముతారు. ఈ నేపథ్యంలో రోహిణి కార్తె ప్రారంభం కాగానే జిల్లాలో చాలా ప్రాంతాల్లో రైతుల పొడి దుక్కుల్లోనే పత్తి విత్తనాలు వేయడానికి సిద్ధం చేశారు. కాని సీడ్ పత్తికి పేరుగాంచిన నడిగడ్డలో సీడ్ కంపెనీలు పత్తి విత్తనాలు ఇప్పటి వరకు పంపిణి చేయలేదు. కొన్ని సీడ్ కంపెనీలు అరకొరగా పత్తి విత్తనాలు పంపిణి చేసింది. ఎక్కువగా సీడ్ పత్తి మీద ఆదారపడిన రైతాంగానికి కొంత నిరాశనే మిగిలిస్తోంది. ప్రస్తుతం సీడ్ రైతులు పత్తి విత్తనాల కోసం ఎదురుచూసే పరిస్థితి నెలకొంది. గడిచిన మూడేండ్లో సీడ్ ఆర్గనైజర్లు కంపెనీల మద్య నలిగిపోతున్న రైతులు సీడ్ పత్తి విత్తనాలు అందక అయోమయంలో పడ్డాడు. రోహిణి కార్తెలో విత్తనాలు నాటితే మంచిదంటారు. ఎప్పటి లాగే వర్షాలు పడితే మొలకలు వస్తాయన్న ఆశతో ఎదురుచూస్తున్నారు. సీడ్ దొరకకుంటే ప్రత్యామ్నాయంగా వరి ఇతర పంటలు వేసుకునేందుకు రైతులు మొగ్గు చూపే అవకాశం ఉ ంది.దుక్కులు సిద్ధం చేస్తున్న రైతులు

గద్వాల జిల్లాలో వ్యవసాయ పనులు ప్రారంభమయ్యాయి. అదును దాటితే అనుకున్న స్థాయిలో పంట దిగుబడి రాదని ..రోహిణి కార్తెలోనే వరినార్లు పోసే పనిలో రైతులు ఉన్నారు. రోహిణి కార్తె ముందే అక్కడక్కడ వర్షాలు పడడంతో ఒక్కసారిగా వాతావారణం చల్లబడింది. రైతులు దుక్కులు సి ద్ధం చేస్తున్నారు. ట్రాక్టర్లు, ఎద్దుల నాగళ్లతో దుక్కు లు దున్నుతున్నారు. పశువుల ఎరువులు వేయ డం తదితర పనుల్లో నిమగ్నమయ్యారు. జిల్లా రైతాంగానికి అవసరమైన మేర విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచడంలో ప్రభుత్వం వి ఫలమైందని చెప్పుకోవచ్చు.




## ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

**రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మే 24 (ప్రభాత ఉదయం)**

రైతు సంక్షేమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం చేపట్టిన ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణారావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, ఖమ్మం జిల్లా నుండి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వివిధ ప్రాంతాల నుండి రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, అడ్లూరి లక్ష్మణ్, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, ఇతర అధికారులతో కలిసి ఇతర మంత్రులు, అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులు, పార్లమెంట్ సభ్యులు, శాసనమండలి సభ్యులు, శాసన సభ్యులతో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 141 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం సాగు జరిగిందని, ఇందులో 75 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు లక్ష్యంగా కనీస మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 8 వేల 575 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఇప్పటి వరకు 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి, 8 వేల 749 కోట్ల రూపాయల కనీసం మద్దతు ధరను విడుదల చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 21 కోట్ల గోనె సంచులను క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంచడం జరిగిందని, కొనుగోలు కేంద్రాలలో వేచి ఉన్న 8 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేపట్టాలని తెలిపారు. ఈ నెల చివరికల్లా కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని, సరిహద్దు జిల్లాలలో చెక్ పోస్టులను ఏర్పాటు చేసి బయట రాష్ట్రాల నుంచి వరి ధాన్యము,జొన్నలు, మొక్కజొన్నలు రాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని తెలిపారు. తాలు, తరుగు విషయంలో రైస్ మిల్లర్లు, దళారులు రైతులను మోసం చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు త్వరగా టాబ్ లో నమోదు చేసి రైతులకు నగదు చెల్లింపు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, రైతులకు ఎలాంటి నష్టం రాకుండా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు విషయంలో తప్పుడు వార్తలను ఖండించాలని, ప్రతికూల వార్తలపై అధికారులు వెంటనే స్పందించాలని, రికార్డు స్థాయిలో కొనుగోలు చేసిన విషయాలను ప్రచారం చేయాలని తెలిపారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని, సరిపడా హమాలీల సంఖ్యను పెంపొందించుకోవాలని తెలిపారు. గతంలో రైతులు వరి ధాన్యం కొనుగోలు నగదు చెల్లింపు విషయంలో నెలల తరబడి వేచి ఉండవలసి వచ్చేదని, ఇప్పుడు వెంటనే చెల్లింపులు చేయడం జరుగుతుందని తెలిపారు. పట్టణాల అభివృద్ధిలో భాగంగా వాయు కాలుష్య నివారణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇందులో భాగంగా వ్యవసాయ వ్యర్థాల కాల్చివేసే రైతులకు వాయు కాలుష్య నివారణపై అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, పంచాయతీరాజ్- గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి దాన కిషోర్ లతో కలిసి 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 25 నుంచి 30వ తేదీ వరకు నిర్వహించనున్న మహిళా సంక్షేమ వారంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామ, మండల స్థాయిలో ఇందిరా మహిళా శక్తి భవనాలు, అంగన్వాడీ కేంద్రాల శంకుస్థాపన, మహిళల భద్రత, పోష్ చట్టంపై అవగాహన కల్పించడం, సోలార్ పవర్ ప్లాంట్ల స్థాపన, మహిళ మండల సమాఖ్య ప్రత్యేక సాధారణ కార్యవర్గ సమావేశాల నిర్వహణ, ఉల్లాస్ కార్యక్రమం, అమ్మ మాట - అంగన్వాడి బాట కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై కార్యక్రమాలు నిర్వహించవలసి ఉంటుందని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్మయి సంబంధిత అధికారులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలో కొనుగోలు కేంద్రాలలో నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు చేయాలని, అకాల వర్షాల కారణంగా ధాన్యం దెబ్బ తినకుండా జిల్లాలో గుర్తించిన గోదాములు, కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు ధాన్యం తరలించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పించాలని, ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా కార్యక్రమాలను అధికారులందరూ సమన్వయంతో సమర్థవంతంగా నిర్వహించి విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శారద, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి వనజాత, జిల్లా మేనేజర్ హరీష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీలత, సిపిఓ సౌమ్య, పిడి మెప్మా వెంకట నారాయణ, డీఎంహెచ్ఓ స్వర్ణ కుమారి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఆక్రమణ లకు గుర్తైన 25 చెరువులను కాపాడాలి

**బుద్వేల్, మే 24 (ప్రభాత ఉదయం)**



రాజేంద్రనగర్ నియోజకవర్గంలో 25 చెరువుల వరకు ఆక్రమణ లకు గురయ్యాయని, వాటన్నింటిపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని బీజేపీ మైలార్దేవుపల్లి డివిజన్-2 అధ్యక్షులు సూరెడ్డి వినయ్ రెడ్డి డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ మూడు నాలుగు చెరువుల మీదనే ఫిర్యాదు చేయడం కాదు.. మిగిలిన చెరువులన్నింటిపై ఫిర్యాదు చేయాలన్నారు. మైలార్దేవుపల్లి పల్లెచెరువు ను కాపాడాలన్నారు. శంషాబాద్ లోని ప్రభుత్వ భూమ లను కాపాడాలన్నారు. గగన్పహడ్ మామిడి కుంట శిఖం పట్టా అయినప్పటికి అది ఆక్రమణ కు గురౌతుందన్నారు. దానిపై చర్యలు తీసుకోవాలన్నారు.

# శ్రీ రవీంద్ర ఉన్నత పాఠశాల

# పూర్వ విద్యార్థుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం



**గద్వాల,మే24(ప్రభాత ఉదయం)**

పట్టణంలోని యెస్వీఆర్ ఈవెంట్ హాల్ లో శ్రీ రవీంద్ర ఉన్నత పాఠశాల 2003-04 విద్యాసంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు , ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది. దాదాపు రెండు దశాబ్దాల (22 సంవత్సరాల) తర్వాత సహచర విద్యార్థులు, తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు ఒకే వేదికపై కలుసుకోవడంతో అక్కడ పండుగ వాతావరణం నెలకొంది.

**గురువందనం.. జ్ఞాపకాల నెమరువేత**


ఈ కార్యక్రమం జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైంది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమకు పాఠాలు చెప్పిన గురువులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి, పాదాభివందనం చేసి వారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం విద్యార్థులు తమ పాఠశాల రోజుల నాటి మధుర స్మృతులను, స్నేహాలను నెమరువేసుకున్నారు. తాము ప్రస్తుతం వివిధ రంగాలలో స్థిరపడటానికి గురువులు వేసిన పునాదే కారణమని విద్యార్థులు కృతజ్ఞతాపూర్వకంగా చాటుకున్నారు.

**గర్వంగా ఉంది: ఉపాధ్యాయులు**

ఈ సమ్మేళనంలో పాల్గొన్న ఉపాధ్యాయులు మాట్లాడుతూ... ఎంతో కాలం తర్వాత విద్యార్థులందరినీ ఇలా ఒకే చోట చూడటం ఆనందంగా ఉందన్నారు. నాడు క్రమశిక్షణతో చదువుకున్న తమ విద్యార్థులు, నేడు సమాజంలో ఉన్నత స్థానాల్లో రాణిస్తుండటం చూస్తుంటే గురువులుగా తమకు ఎంతో గర్వంగా ఉందని వారు అభినందించారు.

**సందడిగా సాగిన వేడుకలు**

ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వినోదాత్మక ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. మధ్యాహ్నం అందరూ కలిసి విందు ఆరగించారు. అంతరించిపోతున్న బంధాలను, స్నేహాలను ఇలాంటి సమ్మేళనాలు మళ్లీ చిగురింపజేస్తాయని నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమం ముగిసే సమయంలో మళ్లీ కలుసుకోవాలనే ఆకాంక్షతో, పాత జ్ఞాపకాల మధురిమలతో ఒకరికొకరు వీడ్కోలు పలుకుకున్నారు.



# భీంనగర్ లో నేలకొరిగిన భారీ వృక్షం

**గద్వాల జిల్లా ప్రతినిధి, మే 24 (ప్రభాత ఉదయం)**

ఆదివారం సాయంత్రం గద్వాల పట్టణంలో వీచిన ఈదురు గాలులతో కూడిన వర్ష బీభత్సానికి ప్రజలు భయభ్రాంతులయ్యారు. గద్వాల పట్టణంలో భీంనగర్ లో గల ప్రధాన రోడ్డుపై ఉన్న ఓ భారీ వృక్షం నేలకొరగింది. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. గద్వాల మున్సిపల్ అధికారులు రోడ్లపై అక్రమణల తొలగింపులో భాగంగా రోడ్డు పైన చెట్ల వేర్లను తొలగించడంతో వృక్షాలు నెలకొరిగే ప్రమాదం వాటిలిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. రోడ్డుపై ఉన్న నేలకొరిగిన వృక్షాలను తొలగించాలని ప్రజలు, వాహనదారులు కోరారు.






# అకాల వర్షాలతో ధాన్యం తడవకుండా కొనుగోలు పూర్తి చేయాలి

**గద్వాల జిల్లా ప్రతినిధి, మే 24(ప్రభాత ఉదయం):**

జిల్లాలోని వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల వద్ద అకాల వర్షాలతో పంటలు తడవకుండా కొనుగోలు ప్రక్రియను త్వరగా పూర్తిచేయాలని అదనపు కలెక్టర్ నర్సింగరావు అన్నారు.ఆదివారం ఖమ్మం కలెక్టరేట్ నుంచి ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, హైదరాబాదు నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు పలువురు మంత్రులు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో ప్యాడీ ప్రొక్యూర్‌మెంట్, ఈ నెల 25 నుంచి నిర్వహించే ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక (మహిళా సంక్షేమ కార్యక్రమాలు) అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పది రోజుల్లోగా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. గోదాముల కొరత, లారీలు, హమాలీల సమస్యలు ఉన్న చోట వెంటనే పరిష్కరించాలని తెలిపారు.రైతులకు కనీస మద్దతు ధర చెల్లింపులు వేగంగా అందేలా ట్యాబ్ ఎంట్రీలు, డేటా అప్‌డేషన్‌ను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆదివారాల్లో కూడా చెల్లింపుల ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు.ధాన్యం కొనుగోలు విషయంలో రైతులను ఇబ్బంది పెట్టే మధ్యవర్తులు, మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. తాలు, తరుగు పేరుతో రైతులను మోసం చేసే వారిని ఉపేక్షించబోమన్నారు.స్వతంత్ర భారతదేశంలో ఇప్పటివరకు ఏ రాష్ట్రం కొనుగోలు చేయనంతగా ఈ సీజన్లో రికార్డు స్థాయిలో ధాన్యాన్ని తెలంగాణ రాష్ట్రంలోని రైతుల నుంచి కొనుగోలు చేయడమే కాక వారికి రూ.45 వేల కోట్లకు పైగా డబ్బులు చెల్లించడం జరుగుతుందన్నారు. వ్యవసాయ క్షేత్రాల్లో పంటల అవశేషాలను కాల్చడం ద్వారా వాతావరణం కలుషితం కావడమే కాక నేల సారవంతత కోల్పోతుందని దీనిపై అన్ని జిల్లాల కలెక్టర్లు సంబంధిత రైతులకు అవగాహన కలిగించాలన్నారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల షెడ్యూల్లో భాగంగా ఈనెల 25వ తేదీ నుంచి నిర్వహించే మహిళా సంక్షేమ వారోత్సవాలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించి విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. గద్వాల ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత జిల్లా అధికారులతో కలిసి వీసీ లో పాల్గొన్న అదనపు కలెక్టర్ నర్సింగరావు వీసీ అనంతరం జిల్లా అధికారులతో మాట్లాడారు. అకాల వర్షాలతో ధాన్యం తడవకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు.మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల వద్ద కూడా రైతులు వేచి ఉండే పరిస్థితులు ఉండకూడదన్నారు. మహిళా సంక్షేమ వారోత్సవాలను విజయవంతం చేసేందుకు ప్రభుత్వం నిర్దేశించిన కార్యక్రమాలను సజావుగా నిర్వహించాలని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ శంకర్, డిఎస్పి మొగిలయ్య, పౌరసరఫరాల శాఖ అధికారి స్వామి కుమార్, మేనేజర్ విమల, డీఏవో వీరప్ప, డిఆర్డిఓ ముషాహిదా బేగం, జిల్లా కో-ఆపరేటివ్ అధికారి శ్రీనివాస్, రైస్ మిల్లర్స్ సంఘం ప్రతినిధులు రామలింగేశ్వర్ కామ్లే, తదితరులు పాల్గొన్నారు.






## పాకిస్థాన్‌లో జాఫర్ ఎక్స్‌ప్రెస్‌పై

# ఆత్మాహుతి దాడి

## 24 మంది మృతి

**పాకిస్తాన్, మే 24 (ప్రభాత ఉదయం)**

పాకిస్థాన్‌లో జాఫర్ ఎక్స్‌ప్రెస్‌కు అనుబంధం గా ఉన్న షటిల్ ప్యాసిం జర్ రైలుపై ఆత్మాహుతిదాడి చోటు చేసుకుంది. క్వెట్టా ప్రాంతంలోని చమన్ ఫాటక్ రైల్వేస్టేషన్ సమీపంలో ఆదివారం ఉదయం భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 24 మంది ప్రాణాలు కోల్పోగా.. **మొదటి పేజీ తరువాయి...**

80మందికి పైగా గాయపడ్డారు. ఆర్మీ జవాన్లు, వారి కుటుంబ సభ్యులతో ప్రయాణిస్తున్న రైలు స్టేషన్ సమీపంలోని సిగ్నల్ దాటుతుండగా.. పేలుడు పదార్థాలతో ఉన్న వాహనం రైలు బోగీని ఢీకొట్టినట్లు అధికారులు వెల్లడించారు. దీంతో పేలుడు సంభవించిందన్నారు. మృతుల్లో ఎక్కువమంది సైనికులే ఉన్నారన్నారు. పేలుడు దాటికి రైలు పాక్షకంగా దెబ్బతిందని.. 10కి పైగా వాహనాలు దగ్ధమయ్యాయని తెలిపారు. ఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయన్నారు. రైల్వే స్టేషన్ సమీపంలో పేలుడు చోటుచేసుకోవడంతో రైళ్ల రాకపోకల్లో అంతరాయం కలిగినట్లు అధికారులు వెల్లడించారు. క్వెట్టా నుంచి పెషావర్ వెళ్లే జాఫర్ ఎక్స్‌ప్రెస్‌ను స్టేషన్‌లో నిలిపివేసినట్లు తెలిపారు. పేలుడు తీవ్రతకు జాఫర్ ఎక్స్‌ప్రెస్‌లోని ఒక బోగీకి మంటలు అంటుకొన్నట్లు కూడా వార్తలు వెలువడ్డాయి. పేలుడు జరిగిన ప్రాంతానికి సమీపంలో ప్రజలు గుమిగూడవద్దని పాక్ హోం మంత్రి ఆదేశాలు జారీ చేశారు.

**మేమే దాడి చేశాం : బలోచ్ లిబరేషన్ ఆర్మీ**

రైల్వే స్టేషన్ సమీపంలో పేలుడు ఘటన తమ పనేనని బలోచ్ లిబరేషన్ ఆర్మీ ప్రకటించింది. క్వెట్టా కంటోన్మెంట్ నుంచి పాక్ దళాల సిబ్బందిని తీసుకువెళ్తున్న రైలును లక్ష్యంగా చేసుకున్నామని బలోచ్ ఆర్మీ ప్రతినిధి జీయాండ్ బలోచ్ వెల్లడించారు. బలోచ్ ఆర్మీలోని మహిళా షైనాజ్ బలోచ్ ఓ వీడియోలో మాట్లాడుతూ పాక్ నేతలు తమ ప్రజలను అణచివేస్తున్నారని అన్నారు. తమ సంస్కృతి, గుర్తింపు, హక్కులను కాలరాస్తున్నారని ఆరోపించారు. అణచివేతకు గురైన ప్రతి బలోచ్ బిడ్డ తన మాతృభూమి విముక్తి కోసం ప్రాణాలను సైతం త్యాగం చేయడానికి సిద్ధంగా ఉన్నాడని ఆమె పేర్కొన్నారు. కాగా జాఫర్ ఎక్స్‌ప్రెస్‌కు కొన్నేళ్లుగా ముప్పు పొంచిఉంది. బలోచ్ రెబల్స్, తెహ్రీకే తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ) గ్రూప్ ఈ రైలును పలుమార్లు లక్ష్యంగా చేసుకొన్నాయి. దీనికి చాలా వ్యూహాత్మక కారణాలున్నాయి. ఈ రైల్లో తరచూ సైనిక దళాలను క్వెట్టా నుంచి పంజాబ్‌కు తరలిస్తుంటారు. దీంతో మిలిటెంట్ గ్రూప్‌లకు ఇది హాట్ టార్గెట్‌గా మారింది. 2018, 2023లో పలుమార్లు దీనిని లక్ష్యంగా చేసుకొని దాడులు చేశారు. తాజాగా కూడా సైనిక కుటుంబాలు ప్రయాణిస్తుండగానే దాడి చోటు చేసుకొంది. 2018లో పంజాబ్ వెళుతున్న రైలుకు అత్యంత సమీపంలో రెండు బాంబులు పేలాయి.

బలోచ్ రెబల్స్ రిమోట్ కంట్రోల్ సాయంతో ఈ దాడికి పాల్పడ్డారు. నాడు ప్రమాదం నుంచి ఇది బయటపడింది. 2023 జనవరి 19న రైల్లో బాంబుపేలి 13 మంది గాయపడ్డారు. క్వెట్టాకు 150 కిలోమీటర్ల దూరంలోని బొలాన్ జిల్లాలో ఈ ఘటన జరిగింది. నెల రోజుల తర్వాత అదే రైలు క్వెట్టా నుంచి పెషావర్‌కు వెళుతుండగా బాంబుపేలుడు జరిగింది. దీనిలో ఒకరు మరణించారు. ఇక 2024లో క్వెట్టా రైల్వేస్టేషన్‌లో పేలుడు జరిగి 26మంది ప్రాణాలు కోల్పోయారు.

# ఉక్రెయిన్‌పై.. హైపర్ సోనిక్ క్షిపణితో రష్యా దాడి

**ఉక్రెయిన్ మే 24, (ప్రభాత ఉదయం)**



రాజధాని కీవ్ రీజియన్‌పై డ్రోన్లు, క్షిపణితో రష్యా మరోసారి విరుచుకుపడింది. బిలా సెర్క్వా నగరంపై ఆదివారం జరిపిన దాడిలో ఇద్దరు పౌరులు ప్రాణాలు కోల్పోగా పలువురు తీవ్రంగా గాయపడ్డారు. దాడి కారణంగా నగరంలోని ప్రభుత్వ కార్యాలయాలు, నివాస సముదాయాలు, పాఠశాలలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. గడిచిన నాలుగేళ్లుగా కొనసాగుతున్న ఈ యుద్ధంలో ఈ ఆయుధాన్ని ఉపయోగించడం ఇది మూడోసారి మాత్రమే కావడం గమనార్హం.దీనిపై ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్స్కీ తీవ్రంగా మండిపడ్డారు. సాధారణ పౌరులే లక్ష్యంగా రష్యా భారీ డ్రోన్, క్షిపణి దాడులకు తెగబడిందని.. అందులో శక్తిమంతమైన హైపర్ సోనిక్ 'ఒరెష్నిక్' క్షిపణులను ప్రయోగిస్తోందని ఆరోపించారు. అయితే, దీనిపై ఇప్పటి వరకు రష్యా స్పందించలేదు.ఒరెష్నిక్ అనేది హైపర్ సోనిక్ బాలిస్టిక్ క్షిపణి. రష్యా అత్యాధునిక క్షిపణుల్లో ఒకటైన ఈ మిస్సైల్.. గంటకు 13 వేల కిలోమీటర్ల వేగంతో ప్రయాణించగలదు. అంటే ధ్వని వేగం కంటే 10 రెట్లు వేగంగా దూసుకెళ్తుంది. ఈ క్షిపణి అణు వార్‌హెడ్‌లను మోసుకెళ్లగలదు. యూరప్‌లోని అన్ని దేశాలు ఈ క్షిపణి పరిధిలోకి వస్తాయని , దీన్ని అడ్డుకునే సామర్థ్యం గల ఆయుధమేదీ లేదని రష్యా గతంలో ప్రకటించింది. తొలిసారిగా దీనిని 2024 నవంబరులో ఉక్రెయిన్ నగరమైన డినిప్రోలోని ఓ ఫ్యాక్టరీ మీద రష్యా ప్రయోగించింది. అప్పట్లో అది అభివృద్ధి దశలోనే ఉంది. ఇటీవలే దీన్ని పూర్తిస్థాయిలో సిద్ధం చేసినట్లు సమాచారం. ఉక్రెయిన్‌లోని పశ్చిమ లీవ్ ప్రాంతంలో రష్యా రెండోసారి ఈ క్షిపణి ఉపయోగించగా తాజాగా కీవ్ రీజియన్‌పై మూడోసారి ప్రయోగించింది.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608